క్లుప్తంగా

కర్నాటి ఎర్రారెడ్డి భౌతికకాయానికి నివాళి



నివాళులర్పిస్తున్న దద్దాల మంజు భార్గవి

కనిగిరిరూరల్: డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ కర్నాటి శ్రీనివాసులు తండ్రి కర్నాటి ఎర్రారెడ్డి బుధవారం మృతి చెందారు. వెలిగండ్ల మండలంలోని తమ్మినేనిలో కర్నాటి ఎర్రారెడ్డి భౌతికకాయాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ సతీమణి, సర్పంచ్ దద్దాల మంజు భార్గవి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దద్దాల రాములు తదితరులున్నారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు



హనుమంతునిపాడులో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

పీసీపల్లి: మండలంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు బుధవారంతో ముగిశాయి. మొత్తం 25 సదస్సులు నిర్వహించగా 206 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ఉషారాణి తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రమైన హనుమంతునిపాడులో రెవెన్యూ సదస్సు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సుకు 23 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. మండలంలో జరిగిన అన్ని సదస్సుల్లో కలిపి 268 అర్జీలు వచ్చాయని, వాటిన్నింటినీ పరిశీలించి పరిశీలిస్తామన్నారు. సర్వేయర్ కె.రమణయ్య, గ్రామ సర్పంచ్ కత్తిరాజరావు, వీఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై నేడు ప్రజా వేదిక

హనుమంతునిపాడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం రంగసుబ్బరాయుడు తెలిపారు. 2023–2024 ఆర్థిక సంవత్సరం జరిగిన ఉపాధి పనులపై గ్రామాల్లో పంచాయతీల వారీగా జరిగిన పనులపై సోషల్ ఆడిట్ బృందం ఆడిట్ నిర్వహించారు. ఆ పనులపై మండలంలో బహిరంగా ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా వేదికకు డ్వామా పీడీ హాజరవుతారన్నారు.

నేరాల కట్టడికి డ్రోన్ల వినియోగం



ఎస్పీకి డ్రోన్ అందజేస్తున్న ఎన్‌ఆర్‌ఐ రవిచంద్ర

టంగుటూరు: నేరాల అదుపునకు డ్రోన్ టెక్నాలజీని వినియోగించనున్నట్లు ఎస్పీ ఆర్ దామోదర్ తెలిపారు. టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ అనుమోలు రవిచంద్ర ఎస్పీ కార్యాలయానికి అత్యాధునిక డ్రోన్‌నరు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంత్రి భద్రతల పరిరక్షణ, వీఐపీల బందోబస్తు వంటి కార్యక్రమాల్లో డ్రోన్లను వినియోగిస్తామన్నారు.

సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలి



సర్వే వివరాలపై చర్చిస్తున్న ఎంపీడీఓ

పామూరు: సచివాలయ సిబ్బంది సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీఓ బొలినేని సురేష్ పేర్కొన్నారు. పామూరు ఒకటో సచివాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సచివాయ పరిధిలో జరుగుతున్న సర్వే పనుల వివరాలు, ఎంతవరకు పూర్తయ్యాయో పీఎస్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. పీఎస్‌లు జి.అరవింద, రత్నకుమార్, రజనీకాంత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

10న డయల్ యువర్ డీఎం

కనిగిరిరూరల్: కనిగిరి ఆర్టీసీ డిపోలో ఈ నెల 10న డయల్ యువర్ డీఎం జరుగుతుందని డిపో మేనేజర్ మొహ్మద్ సయాన బేగం బుధవారం తెలిపారు. 10వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు కనిగిరి డిపో పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు వారి సమస్యలను, సలహాలను, సూచనలను 9959225701 నంబర్‌కు కాల్ చేసి తెలపాలని కోరారు.

తెగుళ్లతో తంటా..!

- వరికి ఉల్లికోడు తెగులు బెడద
- ఈ సీజన్‌లో ఆలస్యంగా వరినాట్లు
- దిగుబడిపై తెగుళ్ల ప్రభావం
- ఆందోళన చెందుతున్న రైతులు

సింగరాయకొండ:

అన్నదాతలకు ఈ ఏడాది కలిసొచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా గత ఏడాది చివర్లో కురిసిన అకాల వర్షాలు కురిశాయి. దీంతో రైతులకు పంటల సాగు ఆలస్యమైంది. ముఖ్యంగా వరి సాగు చేస్తున్న రైతులను తెగుళ్ల వెంటాడుతున్నాయి. గత నెలలో కురిసిన అకాల వర్షాలతో తోడు ప్రస్తుతం మంచు అధికంగా ఉండటంతో వరి పైరుకు తెగుళ్ల బెడద అధికంగా ఉంది. ప్రస్తుతం ఉల్లికోడుతో పాటు అగ్గితెగులు, ఆకుముడత తెగుళ్ల ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లికోడు నివారిస్తే తప్ప దిగుబడి పెరిగే అవకాశం ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆలస్యంగా వరినాట్లు

మండలంలో 3,863 ఎకరాల్లో వరిసాగు చేయాల్సి ఉండగా ఈ ఏడాది సుమారు 3,230 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఈ సీజన్ మొదట్లో వర్షాలు సంవృద్ధిగా కురవకపోవటంతో వరిసాగు ఆలస్యమైంది. తరువాత రోజుల తరబడి సాధారణ వర్షం కురవటంతో వరిసాగుకు రైతులు సమాయత్తమయ్యారు. మొదట్లో అరకొరగా వరిసాగు చేపట్టిన రైతులు చెరువుల్లో నీరు సంవృద్ధిగా చేరటంతో పూర్తి స్థాయిలో సాగుకు సమాయత్తమయ్యారు. దీంతో అక్టోబర్, నవంబర్ నెలల్లోనే వరినాట్లు పూర్తికావాల్సి ఉండగా ఈ సంవత్సరం జనవరి నెల వచ్చినా కూడా వరినాట్లు జరుగుతూనే ఉన్నాయి.



అరకొర పిలకలతో వరిపైరు

వెంటాడుతున్న తెగుళ్ల బెడద..

వరినాట్లు ఆలస్యమవటంతో పాటు వాతావరణ పరిస్థితుల కారణంగా తెగుళ్ల బెడద అధికంగా ఉంది. ప్రధానంగా ఉల్లికోడు తెగులు అధికంగా ఉందని, దీని వలన ఎకరాకు సుమారు 5 నుంచి 10 బస్తాల దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగే అగ్గితెగులు, ఆకుముడత తెగుళ్ల కూడా సోకాయని రైతులు తెలిపారు. ఈ సంవత్సరం కౌలు ధరలు, కూలీలు, సాగు ధరలు బాగా పెరిగాయని, ఎకరాకు సుమారు రూ.35 వేల ఖర్చు అయిందని, గత సంవత్సరం కంటే రూ.5 వేలు అధికమని రైతులు చెబుతున్నారు.

ధరలు ఆశాజనకంగా ఉంటేనే..

ఈ సంవత్సరం పెరిగిన సాగు ఖర్చులకు తగ్గట్లు ధరలు ఆశాజనకంగా ఉంటాయా అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం క్వింటా రూ.2,200 ఉండగా ప్రస్తుతం ఇతర ప్రాంతాల్లో కేవలం క్వింటా రూ.1,700 రూపాయలు మాత్రమే ఉంది. ఒక పక్క పెరిగిన ఖర్చులు, తగ్గిన దిగుబడి ప్రకారం చూసుకుంటే నష్టాలు తప్పేట్లుగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెగుళ్లను నివారించాలి:



ఈ సీజనల్‌లో వర్షాల కారణంగా నేటికి వరి నాట్లు వేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం మంచు కారణంగా తెగుళ్ల బెడద ఉంది. సరైన మందులు వాడుకుంటే తెగుళ్లను నివారించుకోవచ్చు. ఉల్లికోడు నివారణకు రైతులు ఎకరాకు కేవలం 4 కేజీలు మాత్రమే త్రిజీ గుళికలు వాడుతున్నారు. కానీ ఎకరాకు 10 కేజీల గుళికలు వాడితే తెగులును నివారించటంతో పాటు దిగుబడి బాగా ఉంటుంది. అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ ఎకరాకు 120 గ్రాములు పిచికారీ చేసుకోవాలి.

సుధాకర్, వ్యవసాయాధికారి

దిగుబడి తగ్గే అవకాశం:



వర్షాలు అధికంగా కురవడంతో భూమిలో తేమశాతం ఎక్కువై వరికి ఉల్లి కోడు బెడద అధికంగా ఉంది. దీంతో ఎకరాకు సుమారు 5 బస్తాలు దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం ధాన్యం ధరలు ఆశాజనకంగా లేవు. గత సంవత్సరం కంటే క్వింటాకు రూ.500 రూపాయలు తక్కువగా ఉంది. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి.

బల్లెల ప్రభాకరరెడ్డి, రైతు, పాకల

సాగు ఖర్చు పెరిగింది:



వరిలో ఉల్లికోడు బెడద అధికంగా ఉంది. దీంతో దిగుబడి తగ్గుతుంది. అంతేకాక ఈ సంవత్సరం సాగు ఖర్చులు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి.

కేశవరపు కృష్ణారెడ్డి, రైతు, పాకల



కలికవాయ చెరువులో నీరు సంవృద్ధిగా ఉన్న దృశ్యం

పార్టీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో పనిచేస్తా

- వైఎస్సార్ సీపీ వలంటీర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ రసూల్



డాక్టర్ ఎస్‌కే నాయబ్ రసూల్

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ వలంటీర్ల విభాగం జిల్లా అధ్యక్షునిగా కనిగిరి పట్టణానికి చెందిన డాక్టర్ ఎస్‌కే నాయబ్ రసూల్ నియమితులయ్యారు. డాక్టర్ రసూల్ గతంలో పార్టీలో విద్యార్థి, యువజన విభాగాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రసూల్ మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో జిల్లా స్థాయిలో పదవి వచ్చేందుకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావుకు, పార్టీ వలంటీర్ల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగార్జున యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పార్టీ, వలంటీర్ల విభాగం అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేస్తానని పేర్కొన్నారు.

17న దివ్యాంగ పింఛన్ల పరిశీలన

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలో రూ.15వేల లబ్ధి పొందుతున్న 19 మంది దివ్యాంగ పింఛన్‌దారులను ఈ నెల 17వ తేదీ కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పరిశీలించనున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి తెలిపారు. వీరు పింఛన్‌కు అర్హులా? కాదా అని వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. సతుకుపాడు-2, చింతలపాలెం-1, చిర్రికూరపాడు-2, కె బిట్రగుంట-4, కామేపల్లి-3, నర్సింగోలు-1, పచ్చవ-2, తూమాడు-1, వర్ధినేనివారిపాలెం-2, జరుగుమల్లి-1లో దివ్యాంగ పింఛన్‌దారులు ఉన్నట్లు పేర్కొన్నారు.

పీసీపల్లి: మండలంలో రూ.15 వేలు పింఛన్ తీసుకుంటున్న వారిని ఈ నెల 16న వైద్య బృందం పరిశీలించనుందని ఎంపీడీఓ ప్రభాకర్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 18 మంది ఉన్నారని, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించేందుకు అధికారులు వస్తున్నట్లు చెప్పారు.



కె.ఉప్పలపాడు లో పెన్షన్లు తనిఖీ చేస్తున్న బృందం

మూడవ రోజు కొనసాగిన పెన్షన్ల తనిఖీ

కొండపి: మండలంలో రూ.15 వేల పెన్షన్ తీసుకుంటున్న పెన్షన్ల తనిఖీ మూడవరోజు బుధవారం కూడా కొనసాగింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం లబ్దిదారుల ఆరోగ్య వివరాలను వికలాంగుల శాతానికి సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలించారు. అనంతరం వివరాలను యాప్‌లో నమోదు చేశారు. డాక్టర్ ఆంజనేయులు, ఇతర డాక్టర్ లు, డిజిటల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

కొండపి: అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, పేదల సొంతింటి కలను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 10న ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో ఇళ్లు లేని పేదలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఓ మాట, వచ్చిన తరువాత మరో మాట మాట్లాడుతుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి మోయలేని భారం మోపుతుందన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కొండపి మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి, రమణ, రసూల్‌బి, ఈశ్వరమ్మ, శ్రీను, కమల, సుజాత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరారెడ్డి

పదిలో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పామూరు: 2024–25 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించేందుకే ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక ప్రణాళికతో స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ దాసరి వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో టెన్త్ విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రత్యేక స్టడీ అవర్స్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రత్యేక స్టడీ అవర్స్‌లో సబ్జెక్టుల వారీగా ఎటువంటి సందేహాలు ఉన్నా సంకోచించకుండా ఆయా సబ్జెక్టుల టీచర్ల వద్ద తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఇంగ్లిష్, గణితం, సైన్స్ సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. నూరుశాతం ఫలితాలతో పాటు విద్యార్థులంతా ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత, ర్యాంకింగ్‌లపై దృష్టిసారించి ప్రోత్సాహకాలు అందుకోవాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ

రైతులు అధికారుల సూచనలు పాటించాలి



శనగ పంటలో తెగుళ్లను పరిశీలిస్తున్న ఏడీఏ వెంకటరమణ



బొట్లగూడూరులో రైతులకు పురుగు మందులు పంపిణీ చేస్తున్న ఏడీఏ



సోమరాజుపల్లిలో వరిపైరును పరిశీలిస్తున్న ఏడీఏ నిర్మలకుమారి



మాట్లాడుతున్న ఏఓ జ్యోత్స్నాదేవి



వల్లూరులో వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ స్వర్ణలత

కనిగిరిరూరల్: రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఏఓ పీ జోత్స్యాదేవి అన్నారు. మండలంలోని చాకిరాల, ఎన్ గొల్లపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో శనగ, కంది పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏఓ మాట్లాడుతూ ప్రస్తుతం శనగ పంటలో శనగ పచ్చ పురుగు ఆశిస్తోందని వెల్లడించారు. శనగ పచ్చ పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది నవ్య భారతీ, నజ్మా, పశువర్థక శాఖ సిబ్బంది, రైతు నాయకులు పాల్గొన్నారు.

పామూరు: జొన్న రైతులు కత్తెర పురుగు నివారణపై దృష్టిసారించాలని ఏడీఏ ఎ.వెంకటరమణ, ఏఓ రాధ అన్నారు. మండలంలోని బొట్లగూడూరులో 2024–25 రబీసీజన్‌కు సంబంధించి సాగు చేసిన జొన్న పైర్లను వారు పరిశీలించారు. జొన్న పైరును కత్తెరపురుగు ఆశించినట్లు గుర్తించి నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్‌ను వాడాలని సూచించారు. సర్పంచ్ వై.బాల, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులతో పొలాలు నిస్సారం

సీఎస్‌పురం(పామూరు): రైతులు సాగులో అవసరానికి మించి రసాయనిక ఎరువుల వాడకం వల్ల నేలలో సేంద్రీయ కర్బనశాతం తగ్గడంతో పాటు నేల భౌతిక లక్షణాలు దెబ్బతిని నేలలు నిస్సారమవుతాయని ఏడీఏ ఏ వెంకటరమణ అన్నారు. మండలంలోని చింతపూడు, పెదరాజుపాలెం రైతుసేవా కేంద్రాల పరిధిలో బుధవారం ఏఓ బి.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో రైతులు సాగుచేసిన వరి, కంది, శనగ పంటలను క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం శనగలో ఆకు ఎండు తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏఈఓ పావలి శ్రీనివాసులు, వీఏఏ యం.రవిరాజశేఖర్, ఐ.అఖిల్‌బాబు రైతులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: రైతులు పంటకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయశాఖ సబ్ డివిజనల్ అధికారి నిర్మలకుమారి తెలిపారు. మండలంలోని సోమరాజుపల్లి, కలికవాయ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏఏఓ జహీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక, శారద, ప్రకృతి వ్యవసాయం సీఆర్‌పీ వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

కొండపి: పొలం పిలుస్తుంది సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ అన్నారు. మండలంలో చిన్న కండ్లగుంట, తాటాకులపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారిని తేజస్విని గ్రామ వ్యవసాయ సహాయకులు పద్మ, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

టంగుటూరు: రైతులు తెగుళ్ల నివారణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారిణి స్వర్ణలత అన్నారు. మండలం లోని వల్లూరు, సూరారెడ్డి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. శనగ పంటకు తుప్పు తెగులు వచ్చే అవకాశం ఉన్నదున రైతులు తొలి దశ నుండి తెగుళ్ల మందు పిచికారి చేయాలన్నారు,

హనుమంతునిపాడు: సస్యరక్షణ చర్యలతోనే తెగుళ్లను నివారించ వచ్చునని ఏఓ రమణ అన్నారు. మండలంలోని దాసళ్లపల్లి, ముప్పళ్లపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఎంపీఈఓ అక్రమ్, శారద, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం చేస్తే కఠిన చర్యలు

కనిగిరిరూరల్: పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పకడ్బందీగా జరుగుతున్నాయని, ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు వస్తాయని, ఎవరైనా ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని సీఐ ఎస్‌కే ఖాజావలి హెచ్చరించారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా ఆశ కల్పించినా, దళారీ మాటలు చెప్పినా నమ్మవద్దన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతిభ ఆధారంగానే వస్తాయని తెలిపారు. దళారీ మాటలను నమ్మవద్దని, వారి సమాచారం ఇస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఏదైనా సందేహాలుంటే 9121102266 నంబర్ ద్వారా సలహాలు, సూచనలు పొందవచ్చని సీఐ తెలిపారు.

గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘ ఉపాధ్యక్షునిగా వెంకట నారాయణ



వెంకట నారాయణ

కొండపి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘ (360/22) రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కొండపి మండలం కొండపి1 రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకుడు టి.వెంకట నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఎదుర్కొనే ప్రతి సమస్యను రాష్ట్రస్థాయిలో పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన వెంకటనారాయణను పలువురు అభినందించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు బారిన పడకుండా ఉండొచ్చని టోల్ ప్లాజా ప్రాజెక్టు ఇన్‌చార్జి శివకుమార్ అన్నారు. స్థానిక టోల్‌ప్లాజా వద్ద 36వ రోడ్డు భద్రతా మాసోత్సవాల సడక్ సురక్ష అభియాన్ సందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. టోల్ ప్లాజా మేనేజర్లు నాగరాజు, ఆనంద్ సింగ్, సాంబయ్య, షేక్ భాషిత్, పీఆర్వో నరసింహరావు, ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ భూములకు పాస్‌పుస్తకాలు ఇప్పించాలి



వినతిపత్రం ఇస్తున్న ఎండోమెంట్ ఈఓ నరసింహబాబు

పామూరు: మండలంలోని దేవస్థాన భూములకు హద్దురాళ్లను ఏర్పాటుచేసి అన్నింటికి పాస్‌పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ మదన వేణుగోపాలస్వామి ఆలయ ఈఓ ఎస్‌జీఆర్.నరసింహబాబు రెవెన్యూ సదస్సుల ప్రత్యేకాధికారి, ఎన్‌డోమెంట్ ఏసీ పానకాలరావు, తహసీల్దార్ బీవీ రమణారావులకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని నాసికా త్రయంబకంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యుటేషన్స్, హద్దురాళ్లకోసం మొత్తం 4 వినతిపత్రాలు వచ్చాయి. ఆర్‌ఐ బి.మల్లికార్జునరావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, వీఆర్‌ఓ గాబ్రియేలు, పీఎస్ ఇండ్లా హరినారాయణ, రైతులు పాల్గొన్నారు.

రాత్రిళ్లు కర్ర తరలిస్తే చర్యలు

పీసీపల్లి: రాత్రిళ్లు కర్ర తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎస్‌కే ఖాజావలి హెచ్చరించారు. పీసీపల్లిలో అక్రమంగా కర్ర తోలుతున్న వాహనాలను బుధవారం ఆపి జరిమానా విధించారు. రాత్రిళ్లు కర్ర తరలించే క్రమంలో నిబంధనలు పాటించాలన్నారు. ఎస్సై కోటయ్య మాట్లాడుతూ పరిమితికి మించి ఆటోల్లో ఎక్కువ మందిని ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



ట్రాక్టర్లను ఆపి రేడియం స్టిక్కర్లు అంటిస్తున్న సీఐ, ఎస్సై

ప్లాన్ అప్రూవల్ భవనాల పరిశీలన



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్

కనిగిరిరూరల్: మున్సిపాలిటీలోని పలు నిర్మాణాల ప్లాన్ అప్రూల్ భవనాలను టౌన్ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని నాల్గు సచివాలయంలో ఇటీవల నిర్మించి, ప్లాన్ అప్రూవల్ పొందిన భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు నిర్మాణాదారులకు నోటీసులు జారీ చేయాలని టీపీఎస్ సువర్ణకుమార్‌కు ఆదేశించారు. అనంతరం సచివాలయ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అక్రమ లే అవుట్లు తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మహిళా సమస్యలపై మంగమ్మ పోరాటం

పామూరు: మహిళా సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మండ్లా మంగమ్మ అని సీపీఎం మండల కార్యదర్శి షేక్.ఖాదర్‌బాషా, జిల్లా నాయకుడు కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం మంగమ్మ వర్ధంతి సభ షేక్.మదారమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మంగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భానుమతి, రమీజా, మస్తానమ్మ, ధనలక్ష్మి, ఖాదరున్నీసా, చల్లా వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.